# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శుక్రవారం 21 అక్టోబర్ 2022


## గృహనిర్మాణాల్లో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలి

పులివెందుల రూరల్, అక్టోబరు 20, ప్రభాతవార్త :



హాజరైన అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న జగనన్న గృహనిర్మాణాల నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశులు సూచించారు. పులివెందులలోని మున్సిపల్ కార్యాలయం లో గురువారం నియోజకవర్గంలోని జగనన్న కాలనీలు, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎంపీడీవో, తహసీల్దార్లు, ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా హౌసింగ్ కాలనీ నిర్మాణాల ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.

## రూ.కోటితో ఆలయ అభివృద్ధి పనులు



బద్వేలు అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లెలోని శ్రీ ఆదిచెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి పనులను రూ.కోటి వ్యయంతోఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సహ కారంతో గురువారం ఎంపీ అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, అమర్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వాకమళ్ళ రంగారెడ్డి, వైస్ ఛైర్మెన్ పంగా చెన్నకృష్ణా రెడ్డి విచ్చే శారు. ఆలయ పూజారులు లాంఛనాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, జిల్లా పరిషత్ ఛైర్మెన్ అమ రనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయి కృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, స్టేట్ డైరెక్టర్లు సుందరరా మిరెడ్డి, అల్లా బకాష్, వైసీపీ యువ నేత దేవసాని ఆదిత్యా రెడ్డి, సీనియర్ న్యాయవాది పి.వి. ఎన్. ప్రసాద్, రూరల్ నాయకులు పోలిరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రతాప్ కుమార్, భూమిరెడ్డి ఓబుల్‌రెడ్డి, కె.వి.సుబ్బారా వు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ వెంకటరామి రెడ్డి, యద్దారెడ్డి, సుబ్బారెడ్డి, సహకార సంఘం ఛైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, బిజ్జం రమణ, గానుగపెంట శీనయ్య, అనిల్ కుమార్ రాజు పాల్గొన్నారు.

# తాళ్లపాక భూకుంభకోణంపై ఎట్టకేలకు పోలీసు కేసు నమోదు

## చీటింగ్, నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు

## ఎఫ్ఐఆర్ ముగ్గురు నిందితులు

## అందరూ నందలూరు అరవపల్లెవారే

## అసలు సూత్రదారులు ఎవరు?




సెప్టెంబరు 16న వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనం, సెప్టెంబరు 21న వెలువడిన వార్త కథనం

**వార్త ప్రభావం**

తాళ్లపాక భూకుంభకోణంపై ఎట్టకేలకు పోలీసు కేసు నమోదు అయ్యింది. ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసి అన్ని రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై రాజంపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. ముగ్గురు నిందితులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సుమారు 6 కోట్ల రూపాయల విలువైన ఈ భూకుంభకోణంకు సంబంధించి 'వార్త' అందిస్తున్న ప్రత్యేక కథనం ఇది.

రాజంపేట అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త

రాజంపేట మండలంలోని తాళ్లపాక పొలంలో సర్వేనంబరు 1076/5లో 2.20 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కులు తిరుపతి జిల్లా రేణిగుంట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నకిలీ పత్రాలు సృష్టించి ఫోర్జరి డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్(డాక్యుమెంట్ నంబరు 4225) చేశారు. ఈ డాక్యుమెంట్‌లు నందలూరు మండలం అరవపల్లెకు చెందిన షేక్ మౌలానా ఆధార్ నంబరు 52554967 5502, షేక్ మహబూబ్‌బాషా ఆధార్ 593713254879. షేక్ మస్తాన్ పాస్‌పోర్టు నంబరు. ఆర్8279597 పత్రాలతో 22.09. 2020న రిజిస్ట్రేషన్ చేశారు. అక్కడి నుంచి రిజిస్ట్రేషన్ వ్యవహారం రాజంపేటకు మారింది. ముగ్గురు పేర్లతో పార్టిషియన్ డాక్యుమెంట్‌లు సృష్టించారు. అనంతరం రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 27.10.2020న షేక్ మహబూబ్‌బాషా, షేక్ మౌలానా, షేక్ మస్తాన్‌లు డాక్యుమెంట్ నంబరు 3807/2020 లేబాకు వేణుగోపాల్‌రెడ్డికి 441 చదరపు గజాలు, 3806/2020 కొండూరు వినోద్‌కుమార్‌కు 441 చదరపు గజాలు, 3809/2020 441 చదరపు గజాలు, 3810/2020 ఆనాల శంకర్‌కు 441 చదరపు గజాలు, 3811/2020 ఆనాల శంకర్‌కే 441 చదరపు గజాలు, 3812/2020 ఆకేపాటి క్రిష్టారెడ్డికి 441 చదరపు గజాలు, 3813/2020 ఆకేపాటి క్రిష్టారెడ్డికి 441 చదరపు గజాలు, 3814/2020 గాదె వెంకటసుబ్బారెడ్డికి 238 చదరపు గజాలు, 3815/2020 గాదె వెంకటసుబ్బారెడ్డికి 308 చదరపు గజాలు, 3816, 3817/2020 డాక్యుమెంట్ ప్రకారం పోలి చిన్నమ్మగారి భాస కర్‌రెడ్డికి 244 చదరపు గజాలు, 441 చదరపు గజాలు అమ్మారు. అలాగే 3816/2020 డాక్యుమెంట్ ప్రకారం మోడపోతుల సుబ్బనరసయ్యకు 240 చదరపు గజాలు, 3819/2020 డాక్యుమెంట్ ప్రకారం మోడపోతుల సుబ్బనరసయ్యకు 241.5 చదరపు గజాలు అమ్మారు. అదేవిధంగా 28.10.2020న 3824/2020 డాక్యుమెంట్ ప్రకారం లేబాకు వేణుగోపాల్‌రెడ్డికి 441 చదరపు గజాలు, 3825/2020 డాక్యుమెంట్ ప్రకారం 441 చదరపు గజాలు, 3826/2020 డాక్యుమెంట్ ప్రకారం 441 చదరపు గజాలు అమ్మారు. 3827/2020 ప్రకారం మేడిదరాజు వెంకటేశ్వర్‌రాజు 441 చదరపు గజాలు, 3828/2020 డాక్యుమెంట్ ప్రకారం మూరి బద్దిరెడ్డికి 441 చదరపు గజాలు, అలాగే 3829/2020 ప్రకారం 441 చదరపు గజాలు, 3830/2020 ప్రకారం జ్యోతి శివయ్యకు 441 చదరపు గజాలు అమ్మారు. అదేవిధంగా 4542/2020 డాక్యుమెంట్ ప్రకారం జ్యోతి శివయ్యకు మరలా మోడపోతుల సుబ్బనరసయ్య 142 చదరపు గజాలు అమ్మారు. 4541/2020 డాక్యుమెంట్ ప్రకారం మోడపోతుల సుబ్బనరసయ్య 240 చదరపు గజాలు కరిమద్దెల ప్రవళ్లికకు అమ్మారు. ఈ అమ్మకాలన్ని కేవలం 3 రోజుల పరిధిలో జరిగాయి. రేణిగుంటలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న 4225/2020 డాక్యుమెంట్‌ను రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో 5 రోజుల తర్వాత లింకు డాక్యుమెంట్‌గా పేర్కొంటూ రిజిస్ట్రేషన్ లావాదేవీలు నిర్వహించారు. ఈ సమాచారం అంతా 'వార్త' దినపత్రికలో సెప్టెంబరు '16న తాళ్లపాకలో మరో భూదందా' శీర్షికన, సెప్టెంబరు 21న 'రూ.6 కోట్ల సర్కారీ భూములు స్వాహా, రేణిగుంట సబ్‌రిజిస్టార్ కార్యాలయంలో అక్రమంగా రిజిస్ట్రేషన్' కథనాన్ని ప్రచురించడం జరిగింది. వీఆర్‌ఓ సంతకాన్ని ఫోర్జరి చేయడం ద్వారా తప్పుడు విక్రయ అగ్రిమెంట్‌లు సృష్టించారు. వార్త దినపత్రికలో వెలువడిన కథనాలపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించారు. రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి కలెక్టర్ ఆదేశాల మేరకు సెప్టెంబరు 17న సమగ్ర నివేదికను పంపారు. ఆ తర్వాత రేణిగుంట, రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్‌లను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ తాళ్లపాక భూకుంభకోణంపై పోలీసు కేసు నమోదు చేయాలని రాజంపేట తహశిల్దారును ఆదేశించారు. ఈ మేరకు రాజంపేట తహశిల్దారు ఈనెల 17న సర్వేనంబరు 1076లో జరిగిన అక్రమ వ్యవహారాలను మన్నూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తహశిల్దారు ఫిర్యాదు మేరకు మన్నూరు పోలీసులు షేక్ మౌలానా, షేక్ మహబూబ్‌బాషా, షేక్ మస్తాన్‌లపై చీటింగ్ కేసుతో పాటు ఐపిసి సెక్షన్ 427, 447, 468 ఆర్/డబ్ల్యు34 సెక్షన్ల కింద కేసు(ఎఫ్ఐఆర్ 267/2022) నమోదు చేశారు. రాజంపేట మండలంలో తొలిసారిగా ప్రభుత్వ భూముల్లో కబ్జాపై పోలీసు కేసు నమోదు కావడం ఇదే ప్రథమమని చెప్పవచ్చు. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎవరు ఎవరికి అమ్మారు? వారు ఎవరికి అమ్మారు? తెరవెనుక అసలు సూత్రదారులు ఎవరు? అన్నది పోలీసుల విచారణలో తేలనుంది. రేణిగుంట, రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 2020లో జరిగిన ఈ అక్రమ రిజిస్ట్రేషన్లలో ముఖ్య నేతల సన్నిహితులే సాక్షి సంతకాలను చేసినట్లు సమాచారం.

## నాడు నేడు పనులు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మారాలి

### -పాఠశాలల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

రాయచోటి.అక్టోబర్ 20 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ దశ మన బడి నాడు నేడు పనులు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మారాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ విజయవాడలోని సమగ్ర శిక్ష రాష్ట్ర కార్యాలయం నుంచి రెండవ దశ మనబడి, నాడు-నేడు పనులు పురోగతి పై కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లు, విద్యాశాఖ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మన బడి నాడు నేడు పనులలో నాణ్యత విషయంలో రాజీపడవద్దని అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డీఈవో రాఘవరెడ్డి పాల్గొన్నారు.

**సచివాలయ ఉద్యోగుల ఖాళీల వివరాలు త్వరగా పంపండి -జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

సచివాలయ ఉద్యోగుల ఖాళీల వివరాలను త్వరగా పంపాలని జిల్లా అధికారులను కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రామ వార్డు, సచివాలయాలలో ఉద్యోగుల ఖాళీలు తదితర వాటిపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఖాళీలు ఎన్ని ఉన్నాయి ఎంత మంది రాజీనామాలు చేశారు జాబితాను తయారు చేసి శనివారం లోగా పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మూడు నుంచి నాలుగు నెలలు ఆ పైగా ఎవరికి తెలయకుండా ఎంత మంది సచివాలయం ఉద్యోగులు నిధులుకు గైర్హాజరయ్యారు ఆ జాబితా కూడా పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో సత్య నారాయణ, వియస్‌డబ్ల్యు ఎస్ఎవో మనోహర్ రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, డిఎంఅండ్ హెచ్‌వో డా.కొండయ్య, జిల్లా శాఖాధికారులు పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌ల తయారీ నవంబర్ 1 నుంచి నిషేధం**

**: నీరబ్ కుమార్ ప్రసాద్**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా నవంబర్ 1 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌లు తయారీ పూర్తిగా నిషేదించాలని ఎన్విరాన్‌మెంటల్ అండ్ ఫారెస్ట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ కలెక్టర్‌లను ఆదేశించారు. గురువారం వెలగపూడి సచివాలయం నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌ల తయారీ నిషేదంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్‌ల తయారీ యూనిట్‌లను పూర్తిగా మూసివేయించాలని ప్లాసిక్ ఫ్లెక్సీ బ్యానర్‌ల వల్ల వాతావరణం కలుషితమవుతోందన్నారు. ఈ కా ర్యక్రమంలో కలెక్టర్ గిరీష పిఎస్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజ, మున్సిపల్ కమీషర్ తదితరులు పాల్గొన్నారు.

## జల ప్రధాత ఆర్ ఆర్

### -అహర్నిషలు నీటి నిల్వల కోసం శ్రమించిన వ్యక్తి ఆర్ ఆర్

### -వెలిగల్లు ప్రాజెక్టుకు ఆర్ఆర్ పేరు పెట్టాలి

గాలివీడు.అక్టోబర్ 20 ప్రభాతవార్త



దివంగత మాజీ మంత్రి ఆర్ ఆర్ తన రాజకీయ జీవితకాలమంతా నీటి నిల్వల కోసం శ్రమించడం పలు ప్రాజెక్టలకు రూపకల్పన చేసిన జల ప్రధాతగా ఖ్యాతి గడించారని మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అమరనాధరెడ్డిలు కొనియాడారు. గురువారం స్థానిక ఆర్ ఆర్ కళశాలలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ కాంస్య విగ్రహాన్ని ఆర్ ఆర్ సతీమణి హేమలత కుమారులు రమేష్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాసులు రెడ్డిలతో కలసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతి రహిత నిష్కలంకమైన ప్రజల సేవకే అంఇకతమైన ఏకైక వ్యక్తి రాజగోపాల్‌రెడ్డి అని అన్నారు. ఐదు పర్యాయాలు శాసన సభ్యునిగా రెండు సార్లు మంత్రిగా పని చేసి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. పూర్వ లక్కిరెడ్డిపల్లె నియోజకవర్గంలో వ్యవసాయ భూములకు నీరు అందించాలని కృతనిత్యంతో వెలిగల్లు, కుశావతి, గంగనేరు, బుగ్గవంక, కాలేటివాగు, చిన్న పోతల తదితర ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో ఆర్ ఆర్ కృషి ఎనలేనిదన్నారు. 2024లో టిడిపి ప్రభుత్వం వస్తుందని సాగునీటి పారుదలకు ఆర్ ఆర్ చేసిన కృషికి గుర్తింపుగా వెలిగల్లు ప్రాజెక్టుకు ఆర్ ఆర్ పేరు పెడతామని సోమిరెడ్డి, అమర్‌నాధరెడ్డిలు సభాముఖంగా ప్రకటించారు. పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మా తండ్రి జీవిత ఆశయం మేరకు ఆయన అడుగుజాడల్లో పయనిస్తూ మా ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకే అంకితమవుతామన్నారు. రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నైతిక విలువలు, నీతి నిజాయితీ వంటి వాటితో పాటు ఇంతమంది ఆర్ ఆర్ అభిమానులను మా తండ్రి మాకు ఇచ్చిన వారసత్వపు సంపద అన్నారు. అనంతరం శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు లింగారెడ్డి, విజయమ్మ, మాజీ ఎమ్మెల్సీ చంగల్‌రాయుడు, మాజీ టీటిడి బోర్డు మెంబర్ ప్రసాద్‌బాబు పేర్ల పార్థసారధి రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్టీసి ఛైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, టీడిపి రాష్ట్ర నాయకులు వెంకటసుబ్బారెడ్డి, నాయకులు అమీర్‌బాబు, జగన్‌మోహన్‌రాజు, రాంప్రసాద్‌రెడ్డి, అనీషా రెడ్డి, హరిప్రసాద్, తదితరులు నియోజకవర్గ, మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు. అనంతరం అతిధులను విగ్రహదాతలను సన్మానించారు.

## ఆర్డీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపి

### ఛాంబర్లను ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

### అధికారులకు, నాయకులకు స్వాగతం పలికిన ఆర్డీవో

బద్వేలు, అక్టోబరు 20 ప్రభాతవార్త :



పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలో ఆర్డీవో తాత్కాలిక నూతన కార్యాలయాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. కార్యాలయంతో పాటు కార్యాలయం లోపల ఛాంబర్లను కలెక్టర్ విజయరామ రాజు, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ లు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో నూతన కార్యాలయం లోపల పరిసరాల న్నీ ఎంపీ అవినాష్ రెడ్డి కలెక్టర్ విజయరామరాజు, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్ హాల్, ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి అర్జీలు స్వీకరించే ఛాంబర్‌తో పాటు, ఆర్డీవో నూతన గది మరియు ఇతర అధికారుల గదులను పరిశీలించారు. అయితే ఈ కార్యాలయం కేవలం తాత్కాలిక భవనమే అని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించే విధంగా కార్యాల యంలో అధికారులు పని చేస్తారని వారు పేర్కొన్నారు. కలె క్టర్ విజయ రామరాజు మాట్లాడుతూ ప్రతి సోమవారం స్పం దన ద్వారా ఆర్డీవో కార్యాలయంలో ప్రజలు ఇచ్చే ఫిర్యాదులు అధికారులు పరిష్కరించే విధంగా కృషి చేస్తారన్నారు. ప్రజలకు అతి దగ్గరలో అందరి సౌలభ్యం కోసం కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ మాట్లాడుతూ బద్వేలుకు రెవిన్యూ డివిజన్ హోదా వచ్చిన తరువాత అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. డివిజన్ పరిధిలో ఉండే అన్ని మండలాల్లోనూ ఆర్డీవో తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పు డు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వార న్నారు. అధికారులు, నాయకులకు ఆర్డీవో ఆకుల వెంకట రమణ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కడప మే యర్ సురేష్ బాబు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజ గోపాల్ రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, డైరెక్టర్లు సుందర రామిరెడ్డి, అల్లా బకాష్, బద్వేలు తహసీల్దారు మల్లిఖార్జున రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కృష్ణారెడ్డి, అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి వైకాపాతోనే సాధ్యం

### ఎంపి సమక్షంలో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం



మాట్లాడుతున్న ఎంపీ వై.ఎస్.అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ప్రమాణ స్వీకారం చేస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు.

బద్వేలు అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :



వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం.

రైతుల అభివృద్ధి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే సాధ్యం అని ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందారెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ అన్నారు. గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మెన్‌గా పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్‌గా నాగం సుబ్బారెడ్డితో పాటు మరో 15 మంది కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఎన్ ఎంఎస్ కళ్యాణ మండపంలో పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేపట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ సెక్రటరి నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రైతుల సమస్యలు ప్రజా సంకల్ప యాత్రలో తెలుసుకొని రైతులకు ఇచ్చిన హామీలను 3 సంవత్సరాల లోపే ప్రవేశపెట్టి పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలుచేసిన ఘనత ఒక్క వైకాపాకే దక్కిందన్నారు. బద్వేలు నియోజకవర్గంలో సుమారు రూ.500 కోట్లు ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపట్టారని, అలాగే ఎంతో మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ భద్రత కల్పించాలనే లక్ష్యంతో సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే విద్య, వైద్యానికి ప్రాధాన్యత కల్పించి ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా ముఖ్యమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. గతంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక నిల్వ చేసుకునేందుకు మార్కెట్ యార్డులో సరైన వసతులు కూడా లేక అనేక ఇబ్బందులు పడేవారని, అయితే రైతు కష్టం తెలుసుకున్న ముఖ్యమంత్రి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ బీమా సౌకర్యం కల్పించి ప్రతి సంవత్సరం సంక్షేమ పథకాలు కూడా అమలుచేసే విధంగా నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డు ఛైర్మెన్ పుత్తా లక్ష్మీదేవి, వైస్ ఛైర్మెన్ నాగం సుబ్బారెడ్డి మరియు డైరెక్టర్లు మాట్లాడుతూ తమపై నమ్మకంతో మార్కెట్ యార్డు కమిటీగా బాధ్యతలు అప్పగించడం తమకు ఎంతో సంతోషకరం అని, వైఎస్సార్ సీపీ పార్టీకి రుణపడి ఉంటామన్నారు. అనంతరం పలువురు బంధుమిత్రులు, (మిగతా IVవ పేజీలో)

## మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ

### అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

బద్వేలు అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :



మున్సిపల్ కార్యాలయం శిలా ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి.

పట్టణంలోని ఎన్జీవో కాలనీలో రూ.5 కోట్లు వ్యయంతో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ కార్యాలయ భవనాన్ని ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం ప్రారంభించారు. కార్యాలయం లోపల ఉన్న పలు భవన సముదాయాలను కలెక్టర్ విజయరామరాజు, కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్యే డా॥ సుధ, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి ప్రారంభించారు. వీటితో పాటు పక్కన ఉన్న అర్బన్ మినీ హెల్త్ సెంటర్‌ను ఎంపీ అవినాష్ రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అర్బన్ మినీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని, దీని ద్వారా చుట్టుప్రక్కల ఉండే ప్రజలకు వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే పట్టణ నడిబొడ్డున ఉన్న మున్సిపల్ పాత భవనం నుండి ఎన్జీవో కాలనీలో నిర్మించిన నూతన భవనాలలోకి మార్చడం జరిగిందని, ఇక నుండి సేవలు ఇక్కడి నుండే మొదలవుతాయని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అన్నారు. బద్వేలు మున్సిపాలిటీ (మిగతా IVవ పేజీలో)

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:




పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్సు హాలులో డీఎస్పీలు, సీఐలతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేస్తూ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. ఫోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. అనుమానాస్పద కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తతీసుకోవాలన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ఎర్రచందనం, అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. నిషేధిత గుట్కా, దేశీ అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నీలం పూజిత, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## ఆదర్శంగా .... పారదర్శకంగా జగన్ పాలన

### -జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ది -గడప గడపనా శ్రీకాంత్ రెడ్డికి జన నీరాజనం

గాలివీడు.అక్టోబర్ 20 ప్రభాతవార్త



ఆదర్శంగా పారదర్శకంగా సీఎం జగన్ పాలన సాగుతోందని వైఎస్ఆర్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం గాలివీడు 3వ సచివాలయం పరిధిలోని పల్లెల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, ఎంపిపి జిల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యధుభూషణ్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, మైనార్టీ నాయకులు ఖాదర్‌మోహిద్దీన్‌లతో కలసి గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ ప్రవేశబెట్టిన పథకాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందన్నారు. బలిజపల్లెలోని ఏటిగడ్డ ఆసర్ల గంగమ్మకు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు గావించారు. అమ్మవారి దయతో ప్రజలందరు సుభీక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆవుల నాగభూషణ్‌రెడ్డి, తంగాల వేణుగోపాల్, నిజాముద్దీన్, మాజీ ఎంపిటిసిలు చిన్నరెడ్డి, క్రిష్ణయ్య, నాయకులు బ్రహ్మానం దరెడ్డి, అరవీటి సుధకార్‌రెడ్డి, కూరగాయల సుబ్బారెడ్డి, బా బు, పరు శురామ్, వెంకటాద్రి, వెలిగల్లు విశ్వనాధరెడ్డి, గంగాధర్ నాయుడు, నాగభూషన్‌నాయుడు, వెంకటయ్య, గోపినాధరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మిస్సింగ్ కేసులపై పోలీసులు ముమ్మర దర్యాప్తు

సీసీ పుటేజీలను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

ఉత్కంఠగా మారిన మిస్సింగ్ కేసులు

బద్వేలు, అక్టోబరు 20 ప్రభాతవార్త :

బద్వేలులో వరుసగా మూడు మిస్సింగ్ కేసులు నమోదు కావడంతో పోలీసులు ముమ్మర ధర్యాప్తు చేపట్టారు. అంతే కాకుండా ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించి మిస్సింగ్ అయిన ప్రాంతాలు, వారికి ఉన్న పరిచయాలను, జరిగిన సంఘటనల ఆధారంగా ధర్యాప్తు ప్రారంభించారు. ప్రధానంగా గోపిరెడ్డి స్కూల్ నుండి 13 ఏళ్ల అమ్మాయి కనపడకుండా పోవడంపై పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. గోపిరెడ్డి స్కూల్ నుండి సిద్దవటం మెయిన్ రోడ్‌కు వచ్చే అన్ని మార్గాల గుండా సీసీ కెమెరాలను పరిశీలించడంలో నిమగ్న ఉన్నారు. పాఠశాల నుండి మధ్యాహ్నం బయటికి రావడాన్ని సీసీ కెమెరా పుటేజీలో గుర్తించినప్పటికీ తరువాత ఎటు వెళ్ళిందో ఆనవాళ్లు కూడా కనపడలేదు. అమ్మాయి ఆచూకీ కోసం నిరంతరాయంగా పోలీసులు శ్రమిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. ఎక్కడికి వెళ్ళిందనేది కొద్దిగా కూడా కనపడ లేదు. అంతే కాకుండా ఈ విషయం పై జిల్లా పోలీసు అధికారులు కూడా ప్రత్యేక దృష్టి పెట్టడంతో డిఎస్పీ వంశీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వెంకటరమణ, శ్రీకాంత్‌లతో పాటు సిబ్బంది అన్వేషణ ప్రారంభించారు. ఎక్కడో చోట ఏదో ఒక క్లూ దొరుకుతుందని ప్రయత్నిస్తున్నప్పటికీ ఎటువంటి ఆచూకీ కనపడడం లేదు. అన్ని సీసీ కెమెరాలను పరిశీలించడమేగాక, దుకాణాల ముందు ఉన్న సీసీ కెమెరాలను కూడా పరిశీలిస్తున్నారు. ఆ రోజు మధ్యాహ్నం బయటికి వచ్చిన సమయాన్ని బట్టి ధర్యాప్తు చేస్తున్నారు. వరుసగా ముగ్గురు కనపడకుండా పోవడంతో పట్టణంలో వార్త దావనంలా వ్యాపించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పాఠశాలకు పిల్లలను పంపాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. ఇంటికి తిరిగి వచ్చేంత వరకూ నమ్మకం లేకపోవడంతో తల్లిదండ్రులు జాగ్రత్తగా పిల్లలను పాఠశాలకు పంపుతూ కనిపెట్టుకొని తిరుగుతున్నారు. బద్వేలులో వరుసగా ముగ్గురు కనపడకుండా పోవడంపై ఆందోళనకు గురవుతున్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే చర్యలు తప్పవు

– డిఎస్పీ వంశీధర్ గౌడ్

బద్వేలు, అక్టోబరు 20 ప్రభాతవార్త :



పార్టీల నాయకుల మధ్య జరుగుతున్న మాటల యుద్ధాన్ని ఆసరాగా చేసుకొని బద్వేలులో కొంత మంది పార్టీల మధ్య కులాల పేరుతో విభేదాలు సృష్టించడమే కాకుండా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి ఘర్షణలు చోటుచేసుకునే విధంగా వ్యవహరిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ వంశీధర్ గౌడ్ పేర్కొన్నారు. అలాగే రెచ్చగొట్టే వ్యాఖ్యలను సామాజిక మాధ్యమాలలో వీడియోలు, ఆడియోలు పోస్ట్ చేసే వారిపై చర్యలు తప్పవన్నారు. ఇలాంటి వారిపై పోలీసులు సైబర్ క్రైమ్ ద్వారా గుర్తించడమే గాక వారిపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, సదరు మెసేజ్‌లు పోస్ట్ చేసిన వారిపై మరియు వాటిని వెంటనే తొలగించకుండా షేర్ చేసే గ్రూప్ అడ్మిన్ల పై చట్ట పరంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రశాంతంగా ఉన్న పట్టణంలో రెచ్చగొట్టే పోస్ట్‌లను ఎవరైనా సామాజిక మాధ్యలలో షేర్ చేస్తే అటువంటి వారిపై చర్యలు తప్పవని డిఎస్పీ వంశీధర్ గౌడ్ సూచించారు.

## శభాష్.. దస్తగిరి..!

– టెన్నీస్‌లో ప్రతిభ ప్రదర్శించిన హోంగార్డు

– అభినందించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:



జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఎస్.కె.దస్తగిరి (హెచ్.జి432) టెన్నీస్‌లో మరిన్ని విజయాలు సాధించాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆకాంక్షించారు. ఇటీవల విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా సీనియర్ టెన్నీస్ అసోసియేషన్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన సంగతి తెలిసిందే. దస్తగిరిని గురువారం స్థానిక పెన్నార్ పోలీసు కార్ఫరెన్స్ హాలులో ప్రత్యేకంగా అభినందించారు. దస్తగిరి టెన్నీస్‌లో రాణించడం స్ఫూర్తిదాయకమని, ముమ్ముందు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో విజయం సాధించాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ తుషార్ దూడి, ఏఎస్పీ ప్రేరణకుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నీలం పూజిత, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం

పులివెందుల రూరల్, అక్టోబరు 20, ప్రభాతవార్త :



మహిళా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారని రాష్ట్ర అటవీశాఖ డైరెక్టరు షాహీరాభాను పేర్కొన్నారు. గురువారం అటవీశాఖ డైరెక్టర్లుగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయవాడలో ఏపీఎఫ్‌డీసీ ఛైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఎండీ ప్రదీప్‌కుమార్‌ల ఆధ్వర్యంలో 207వ సమావేశం సందర్భంగా డైరెక్టర్లకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ సంక్షేమమే ధ్యేయంగా మన ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే నాలాంటి ఎందరో మహిళలకు పదవులతో సత్కరించారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులకు తిరుమల ప్రసాదం, బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏపీఎఫ్డసీ డైరెక్టర్లు యుగంధర్, జి.వి.రెడ్డి, సురేష్, జగదీష్, మల్లికార్జునరెడ్డి, కృష్ణమూర్తి, లక్ష్మి, జ్యోతి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

–ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి.అక్టోబర్ 20 ప్రభాతవార్త



కొండంత అండగా బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతోందని వై ఎస్ఆర్ సిపి రాయచోటి అన్న మయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మె ల్యే శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గురువారం రాయచోటిలోని వైఎస్ఆర్‌సిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 17 మంది లబ్దిదారులకు మంజూరయిన 12.17లక్షల రూపాయలు చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రారెడ్డి, మాజీ ఎంపిపి పోలుసుబ్బారెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజుయాదవ్, కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహారెడ్డి, సర్పంచ్ వెంకటరమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

కొండాపురం, అక్టోబరు 20, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలోని కడప–తాడిపత్రి జాతీయ రహదారిలో గురువారం కొండాపురం ఎస్సై సత్యనారాయణ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో పత్రాలు సరిగా లేని 11 వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టం ప్రకారం వాహనాలు నడపాలన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపరాదని, వాహనదారులు తమ వద్ద ఆర్సీ, లైసెన్సు, ఇన్సూరెన్సు పత్రాలు ఉంచుకోవాలన్నారు.

## ఫొటో ఉంది: క్రైం-3: ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎస్పీ అన్బురాజన్

మహిళా పోలీసుల సేవలు అభినందనీయం

– ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:

బాల్య వివాహాలు అరికట్టడంలో, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో మహిళా పోలీసఉల సేవలు అభినందనీయమని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఇటీవల కాలంలో విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 30మంది మహిళా పోలీసులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయా వార్డు, గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వర్తించే మహిళా పోలీసులు స్కూల్ డ్రాపౌట్స్ గుర్తించి తిరిగి స్కూళ్లలో చేర్పించేలా కృషి చేయడం, ఈవ్‌టీజింగ్, బహిరంగ మద్యపానం, అసాంఘిక కార్యక్రమాల గురించి క్షేత్రస్థాయిలో ఆరా తీసి ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. ఇదే స్ఫూర్తితో ముమ్ముందు విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ దూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ పూజితా నీలం, దిశ డీఎస్పీ ఆర్.వాసుదేవన్, డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

దువ్వూరు, అక్టోబరు 20, ప్రభాతవార్త:

త్వరలో జరిగే రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మండల తహసీల్దారు రమాకుమారి అన్నారు. గురువారం ఎమ్మెల్సీ ఓటర్ల చేర్పుల దరఖాస్తుపై స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టభద్రులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఓటరు కార్డు, ఆధార్‌కార్డు, డిగ్రీ పట్టా తదితర వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అనంతరం వాటిని తహసీల్దారు కార్యాలయంలో ఇవ్వాలన్నారు. పట్టభద్రులుగా తమకు చెందిన ధ్రువీకరణ పత్రాన్ని గజిటెడ్ అధికారితో అటెస్టెడ్ చేయించి ఇవ్వాలన్నారు. దరకాస్తులు ఇచ్చిన తరువాత రెవెన్యూ సిబ్బంది ఇంటికి వచ్చి విచారణ జరిపి అన్నీ సక్రమంగా ఉంటే ఓటరుగా నమోదు చేస్తారన్నారు. ఈ విషయమై పట్టభద్రులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రెవెన్యూ సిబ్బంది వచ్చినప్పుడు తమ పూర్తి వివరాలు అందజేయాలన్నారు.

## సంచలనం సృష్టించిన మూడు హత్యల కేసు ముద్దాయికి ఉరిశిక్ష

– కృషి చేసిన సిబ్బందికి నగదు రివార్డులు అందించిన ఎస్పీ

ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:



జిల్లాలో సంచలనం సృష్టించిన ప్రొద్దుటూరు మదు హత్య కేసుల్లో ముద్దాయి కరీముల్లాకు ఉరి శిక్ష విధించిన కేసులో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ప్రత్యేకంగా అభినందించారు. నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్ ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు అధికారులైన అప్పటి ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ నాగరాజు, ప్రొద్దుటూరు రూరల్ సీఐ మధుసూదన్‌గౌడ్, సిబ్బందవి రహంతుల్లా, రాజేంద్రప్రసాద్, లక్ష్మీనారాయణలను అభినందించారు. కపసు రికార్డులు, కోర్టు వ్యవహారాలలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని ఎస్పీ పేర్కొన్నారు. ముమ్ముందు ఇదే స్ఫూర్తితో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ దూడి, ప్రొద్దుటూరు ఏఎస్పీ ప్రేరణ కుమార్ జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు.

## దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త పడాలి

వేంపల్లె, అక్టోబరు 20, ప్రభాతవార్త :



ప్రతిఒక్కరు దోమకాటుకు గురికాకుండా జాగ్రత్త పడాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ అన్నారు. వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం ఆమె తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రారంభమైనందున దోమకాటుకు దూరంగా ఉండాలని తెలిపారు. దోమతెరలు ఉపయోగించాలని చెప్పారు. మలేరియా, డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లైతే హాస్పిటల్‌లో రక్తపరీక్షలు చేయించుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార క్రమంలో సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య, సూపర్‌వైజరు ఇంతియాజ్, కుసుమకుమారి, ఆరోగ్య కార్యకర్తలు స్వప్న, సౌభాగ్య, శ్రీలక్ష్మి, శోభారాణి, ఎంఎల్‌హెచ్‌పి రుక్మిణి, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి కల సాకారంలో లబ్ధిదారులను భాగస్వామ్యం చేయండి

పులివెందుల రూరల్, అక్టోబరు 20, ప్రభాతవార్త :



ప్రభుత్వ నిబంధనల మేరకు పేదవాడి సొంతింటి కల సాకారం కోసం రూ.35వేలు మొత్తాన్ని చెల్లించడం ద్వారా లబ్ధిదారులను భాగస్వాములను చేయాలని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పులివెందుల మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మెప్మా సిబ్బంది, ఆర్పీలతో మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెప్మా సిబ్బంది, ఆర్పీలు అందరు జగనన్న గృహాల లబ్ధిదారుల సొంతింటి కల నెరవేరే విధంగా పనిచేయాలని తెలిపారు. లబ్ధిదారుని వాటా కింద రూ.35వేలు కట్టించి వాళ్ల ఇంటి నిర్మాణం కోసం వారిని భాగస్వాములను చేయాలని, అదే విధంగా జగనన్న గృహాల లబ్ధిదారులు చాలామంది స్వయం సహాయ సంఘాలలో లేనందున వారందరినీ గ్రూపులు చేసి వారికి కూడా రుణాలు ఇప్పించి సొంతింటి కల నెరవేర్చాలని తెలిపారు. ఇప్పటికే 9మంది రూ.35వేలు చొప్పున డి.డిలను మున్సిపల్ ఛైర్మన్ చేతుల మీదుగా అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి, మెప్మా ఇన్‌ఛార్జి సీఎంఎం నాగమునినాయుడు, సీవోలు నాగన్న, హరిత, ఆర్పీలు, వెల్ఫేర్ సెక్రెటరీలు నాగలింగం, విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధి వైకాపాతోనే

(మొదటి పేజీ తరువాయి)



అభిమానులు భారీ స్థాయిలో ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నగర కార్పోరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, జిల్లా వ్యవసా య శాఖ సలహా మండలి అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ అమరనాథ్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు రాచపూడి సాయి కృష్ణ, యర్రగొల్ల గోపాలస్వామి, స్టేట్ డైరెక్టర్లు సుందరరామిరెడ్డి, అల్లా బకాష్, వైసీపీ యువ నేత దేవసాని ఆదిత్యా రెడ్డి, సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, రూరల్ నాయకులు వంకెల పోలిరెడ్డి, బోడపాడు రామసుబ్బారెడ్డి, అంబవరం వెంకటేశ్వర్లు, రాగిమాను ప్రతాప్ కుమార్, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, కె.వి.సుబ్బారావు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి, యద్దారెడ్డి, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, సహకార సంఘం ఛైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, బిజ్జం రమణ, గానుగపెంట శీనయ్య, అనిల్ కుమార్ రాజుతో పాటు పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, అక్టోబరు 20 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా చిట్వేలి మండల పరిధిలోని సమస్యాత్మక పంచాయతీల భూముల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మండల కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి తహశిల్దారు మురళీకృష్ణకు సూచించారు. గురువారం ఉదయం భూ సమస్యల బాధితులతో రెవెన్యూ కార్యాలయంలో తహశిల్దారుతో కలిసి చర్చించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగి అసంతృప్తి చెందకముందే కాలయాపన చేయక, వారికి తగు న్యాయం చేయాలని, స్పందనలో వచ్చే ఫిర్యాదులకు పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా మండల కన్వీనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, సర్పంచ్ ఈశ్వరయ్య, మండల బిజెపి బాధ్యులు ఆకేపాటి వెంకటరెడ్డి, బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

– అడిషనల్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ ఖాదర్ వల్లి

బద్వేలు రూరల్, అక్టోబరు 20 ప్రభాతవార్త :



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అడిషనల్ డిఎంహెచ్‌వో డా॥ ఖాదర్ వల్లి, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గాంధీ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డా॥ ఖాదర్‌వల్లి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది దోమల లార్వా సర్వే, ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించాలని, వైద్యులు వ్యాధులు ప్రబలిన చోట మెడికల్ క్యాంప్‌లు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా జ్వరాల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని, టీబి వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్‌వో డా॥ చంద్రహాసన్ రెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది మాతృ శిశు మరణాలు నివారించే దిశగా పని చేయాలని, ప్రతి గర్భవతిని ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి శిశు మరణాల నివారణకు పుట్టిన ప్రతి శిశువును ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వారి ఇంటికి వెళ్ళి పరీక్షలు నిర్వహించాలని పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బద్వేలు హాస్పిటల్ సూపరిండెంట్ డా॥ రాంప్రసాద్, తొట్టిగారిపల్లె వైద్యులు డా॥ జ్యోత్స్న, డా॥ వినయ్ కుమార్, ఫిజియో థెరపిస్ట్ విజయ్‌కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యతో పాటు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అసర్ సర్వే విజయవంతం చేయండి

–డీఈవో వై.రాఘవరెడ్డి

రాయచోటి.అక్టోబర్ 20 ప్రభాతవార్త



పాఠశాలల స్థితిగతులను, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను అద్యయనం చేసేందుకు దేశ వ్యాప్తంగా విద్యాస్థితిగతులను అద్యయనం చేసేందుకు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న అసర్ సర్వేను జిల్లాలో సమర్ధవంతంగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా డీఈవో వై.రాఘవరెడ్డి కోరారు. అసర్–2022 (యాన్యువల్ స్టేటస్ ఆఫ్ ఎడ్యుకేషన్ రిపోర్ట్) సర్వేలో పాల్గొంటున్న కడపజిల్లా వాలంటీర్‌ల శిక్షణా కార్యక్రమం గురువారం రాయచోటి డైట్ కాలేజ్‌లో జరిగింది. ఈ సందర్భంగా డీఈవో వై.రాఘవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ శిక్షణ సందర్భంగా తెలుసుకున్న అంశాల ఆధారంగా సర్వేను శాస్త్రీయంగా నిర్వహించాలని సూచించారు. సరైన గుణాంకాలను నమోదు చేయాలని సర్వే నాణ్యత విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు. అసర్ మేనేజర్ సురేష్‌కుమార్ 600 జిల్లాలోని 18 వేల గ్రామాలలో 30 వేల మంది వాలంటీర్‌లు ఈ సర్వేలో పాల్గొంటున్నారు. అసర్ 2022 సర్వేలో భాగంగా శని, ఆదివారాలలో ఉమ్మడి కడప జిల్లాకు సంబందించి 24 మండలాల్లో 30 గ్రామాలలో 60 మంది వాలంటీర్‌లుతో రెండు రోజుల పాటు సర్వే జరుగుతుందని తెలిపారు. సర్వేలో సేకరించిన సమాచారాన్ని న్యూడిల్లీ లోని ప్రథమ్ సంస్థకు అందజేస్తామని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ రవి మాట్లాడుతూ 2005 నుంచి గత 18 సంవత్సరాలుగా అసర్ సర్వే నిర్వహిస్తున్నామని, రాష్ట్రంలో డైట్ కళశాలలు 2007 నుంచి అసర్ ప్రయత్నంలో సహకరిస్తున్నాయని తెలిపారు. సర్వేకు సంబందించిన వివిధ అంశాలపై సర్వేలో పాల్గొంటున్న వాలంటీర్‌లకు అవగాహన కల్పించారు. అద్యాపకులు శి భాస్కర్, రెడ్డెప్పరెడ్డి, సత్య, నాగరాజు, జియం.డి.రియాజ్, కె.యం.డి.జాఫర్, రెడ్డెయ్య, అసదుల్లాబాషా, శ్రీదేవి తదితరులు సర్వే సందర్భంగా పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా సర్వేలో పాల్గొంటున్న వాలంటీర్‌లకు సర్వే కిట్‌లను డీఈవో అందజేశారు.

## ఉరి వేసుకొని బాలిక మృతి

చిట్వేలి, అక్టోబరు 20 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని తిమ్మాయపాళెం పంచాయతి గట్టుమీదల్లె గ్రామానికి చెందిన చుక్క నాగమణి(20) ఉరి వేసుకొని మృతి చెందింది. స్థానిక ఎస్ఐ సుభాస్ చంద్రబోస్ తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల హత్యకు గురైన చుక్కా రామయ్య రెండో భార్య వెంకటసుబ్బమ్మ కుమార్తె అయిన నాగమణి తన తండ్రి మరణంతో మనోవేదనకు గురై తన ఇంటిలోని ఫ్యానుకు ఉరి వేసుకుందని అన్నారు. మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని ఎస్ఐ సుభాష్ చంద్రబోస్ తెలిపారు.

## మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీ

(మొదటి పేజీ తరువాయి)



రెవిన్యూ డివిజన్‌గా ఏర్పడడంతో వాటికి తగ్గ కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రత్యేక దృష్టితో ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధ సహకారంతో నేడు నూతన భవనం ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవానికి ఎంపీ అవినాష్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబుతో పాటు కలెక్టర్ విజయరామరాజు, జాయింట్ కలెక్టర్ సాయికాంత్ వర్మ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, సగర కార్పొరేషన్ ఛైర్మెన్ రమణమ్మ, జిల్లా పరిషత్ ఛైర్మెన్ అమరనాథ్ రెడ్డి, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి, సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ అల్లా బకాష్, కడప డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ఆర్డీవో ఆకుల వెంకటరమణ, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, మార్కెట్ యార్డు మాజీ వైస్ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, వైసీపీ యువ నేత ఆదిత్యా రెడ్డి, మున్సిపల్ కమీషనర్ కల్లూరు వెంకట కృష్ణారెడ్డి, భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి, రాగిమాను ప్రతాప్ కుమార్, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, డిఈ సుమన్ రెడ్డి, మేనేజర్ముని కుమార్, ఏఈలు, మున్సిపల్ సిబ్బంది, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధమే మోహన్ హత్యకు కారణం

డిఎస్పి శివభాస్కర్‌రెడ్డి

సిఐని అభినందించిన డిఎస్పి

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలం లోని శాంతినగర్‌లో ఈనెల 15న మాజీ సర్పంచ్ మోహన్ హత్యకు కాబడిన విషయం విధితమే. ఈనేపథ్యంలో హత్య నిందితులను గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు రాజంపేట డిఎస్పి శివభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సిఐ విశ్వనాథ్‌రెడ్డి నేతృత్వంలో నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న మాజీ సర్పంచ్ మోహన్‌ను మోడి శివతేజ అనే యువకుడు కత్తితో దారుణంగా హత్య చేశాడని అదేవిధంగా అతనికి సహకరించిన మంకు చెంగల్‌రా యుడు, మంకు బాలసుబ్రమణ్యంలను కూడ నిందితులుగా అరెస్ట్ చేసి ముగ్గురిని రిమాండ్‌కు తరలిస్తున్నామని ఈ హత్య నేరం పూర్తిస్థాయిలో మోహన్ మోడి శివతేజ తల్లితో అక్రమ సంబంధం కలిగి ఉండడం చేత ఆగ్రహించిన మోడి శివతేజ మోహన్‌పై కక్ష్య పెట్టుకొని ఏదోక రూపంలో అంతమొందించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 15న మోహన్ ఆసుపత్రికి వెళ్లి ఇంటికి వచ్చి వరండాలో కూర్చొనే సందర్భంలో మోడి శివతేజ మిగతా ఇరువురి సహకారంతో ఒక్కసారిగా దివిటి మోహన్‌ను కిరాతంగా పొడిచి చంపినట్లు రాజంపేట డిఎస్పి శివభాస్కర్‌రెడ్డి విలేకరులకు తెలిపారు. అయితే ఈ కేసును ప్రాథమికంగా అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఆయన అన్నారు.

### సిఐ విశ్వనాథ్‌రెడ్డికి డిఎస్పి ప్రశంసలు

రైల్వేకోడూరు మండలంలో ఈనెల 15న మాజీ సర్పంచ్ దారుణంగా హత్య కాబడిన సందర్భంలో అత్యంత వేగవంతంగా హత్యా నిందితుడు స్థానిక పోలీసు స్టేషన్‌లో లొంగిపోయినా సిఐ విశ్వనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కేసును పటిష్టంగా చేపట్టి కేసు పూర్వాపరాలను చేదించి ఎట్టకేలకు సమగ్ర సమాచారంతో ముగ్గురు నిందితులను గురువారం అరెస్ట్ చేసి కోర్టుకు తరలించడంతో కేసును అతి కొద్దిరోజుల్లో విశ్వనాథ్‌రెడ్డి బృందం విజయవంతంగా చేదించిందని మనస్ఫూర్తిగా సిఐ విశ్వనాథ్‌రెడ్డికి ప్రశంసలతో అభినందించారు.

## ప్రమాణ స్వీకారానికి భారీ బైక్ ర్యాలీ

ర్యాలీని ప్రారంభించిన ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు

బద్వేలు అర్బన్, అక్టోబరు 20 ప్రభాతవార్త :







మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టేందుకు పబ్బతి చంద్రశేఖర్ గురువారం శ్రీ రాచపూడి నాగభూషణం కళాశాల వద్ద నుండి భారీ స్థాయిలో అభిమానులతో కలిసి బైక్ ర్యాలీ ద్వారా ఎస్ఎంఎస్ కళ్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. బైక్ ర్యాలీని ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ వెంబడి రక రకాల బాణసంచా కాలుస్తూ అభిమానుల కోలాహలంతో మీటింగ్ హాల్ వద్దకు చేరుకొని ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం చేపట్టారు. వీరిక శ్రీసాయి వెంకటేశ్వర ట్రేడర్స్ పార్టనర్ పత్తిరాజా గారి కృష్ణమూర్తి, పబ్బతి సత్యనారాయణ, హజరత్, మెంటా ప్రసాద్, కొప్పరపు సురేష్, చిందుకూరి సుధాకర్‌తో పాటు బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, సుబ్బరాజా, డా॥ రాచపూడి దిలీప్ కుమార్, జి.వి.సత్రం మాలేపాటి సుధాకర్ బ్రదర్స్, పబ్బతి బ్రదర్స్, సురేంద్ర బాబు, సత్యనారాయణ, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్ గురబ్రహ్మం, ఉపాధ్యాయుడు చక్రపాణితో పాటు టీ బ్యాచ్ ఫ్రెండ్స్, ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు, ఆవోపా, వాసవీ, వనిత క్లబ్ సభ్యులతో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారస్తులు, నాయకులతో పాటు విశేష సంఖ్యలో తరలివచ్చి పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మీ దంపతులను శాలువా, గజమాలతో ఘనంగా సత్కరించి ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది పి.వి.ఎన్.ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు బచ్చు సుబ్రమణ్యం, జొన్నలగడ్డ సుధాకర్, సగళా సురేష్ బాబు, తులసి నాగరాజ, శ్రీకాకుళం వెంకట సుబ్బయ్య, సూరే వెంకటసుబ్బయ్య, కొలిశెట్టి నాగరాజ, ఇమ్మడిశెట్టి శేఖర్, పుల్లయ్య, భార్గవ్, వెంకటేశ్వర స్వామి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, కొలిశెట్టి సత్యనారాయణ, తులసి వెంకట శివ నారాయణ, మేడా పెంచలయ్య, చిన్ని సురేష్ బాబు, యాదాళ్ళ సుదర్శన్, సుంకు రామకృష్ణ, సిరిగిరి వెంకటేశ్వర్లు, అయ్యపు మల్లిఖార్జునతో పాటు పలువురు పాల్గొన్నారు.

## శంకర్‌రెడ్డి సేవలు పలువురికి ఆదర్శం

క్రీడా దుస్తుల పంపిణీలో హెచ్ఎం కృష్ణమూర్తి

చిట్వేలి, అక్టోబరు 20 ప్రభాతవార్త



చిట్వేలి మండలం మైలపల్లె పంచాయతికి చెందిన ఆదర్శ రైతు శంకర్‌రెడ్డి సేవలు పలువురికి ఆదర్శమని మండల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం మండల స్థాయి పోటీల్లో పాల్గొంటున్న 50 మంది వేల రూపాయల నగదును బ్యాంకులో జమ చేసి వడ్డీ రూపంలో వచ్చే దానిని ప్రతి యేడాది పదో తరగతిలో మొదట, రెండో, మూడో స్థానాల్లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులుగా ఇవ్వాలన్న అతని అభిషాల అభినందనీయమని పలువురికి ఆదర్శమని హెచ్ఎం కృష్ణమూర్తి పేర్కొన్నారు. తదుపరి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ రాణించాలని కోరారు. ఉన్నత పాఠశాల అధ్యాపక బృందం అతని సేవలు కొనియాడుతూ అతనిని శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దేవిడ్ ప్రసాద్, దుగ్గరాజు, ఎన్‌సిసి అధికారి రాజశేఖర్, హాస్టల్ వార్డెన్‌లు జగన్, చిన్నబాబు, కమిటి సభ్యులు సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## జగనన్న విద్యాదీవెన నిధులు నవంబర్ 10న విడుదల

–జాకీర్ హుస్సేన్

రాయచోటి.అక్టోబర్ 20 ప్రభాతవార్త

జగనన్న విద్యాదీవెన నిధులను నవంబర్ 10వ తేదీన రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేయడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సాధికారిత అధికారి జాకీర్ హుస్సేన్ తెలిపారు. కళాశాల యాజమాన్యాలు 2021–22 రెండవ సంవత్సరంనకు చెందిన విద్యార్థుల హాల్ టికెట్ నంబర్‌లను జ్ఞాన భూమి పోర్టల్ నందు ఈ నెల 25వ తేదీ లోపు ఎంట్రీ చేయించుకోవాలని ఆయన తెలిపారు. 2021–22 సంవత్సరం పరీక్ష ఫలితాలను ఆయా యూనివర్శిటీలకు ఎపిఐఎస్ ద్వారా ఈ నెల 26వ తేదీ లోపల పంపాలన్నారు. ఈ నెల 27వ తేదీ లోపల జ్ఞాన భూమి నందు టెక్నికల్ టీం వారు మ్యాపింగ్ చేయాలన్నారు. విద్యార్థులు పరీక్ష ఫలితాలను మ్యాప్ అయినవి మ్యాప్ కాని వివరాలను కళాశాల జ్ఞాన భూమి లాగిన్ నందు ఈ నెల 28వ తేదీ లోపల టెక్నికల్ టీం వారు ప్రదర్శిస్తారన్నారు. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు విద్యార్థుల యొక్క బయోమెట్రిక్ ధృవీకరణ ఈకేవైసీ వెల్ఫేర్ అసిస్టెంట్ ద్వారా పూర్తి చేయాలన్నారు.